ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

తూర్పుగోదావరి
16
శనివారం 7 జూలై 2018



# పోర్టు సిటీ




● క్యాంపస్ కబుర్లు

'సాఫ్ట్'గా చేసేయండి..

# కంప్యూటర్ కోర్సులు..!




- పీజీలో కంప్యూటర్ కోర్సులు చేస్తేనే సాఫ్ట్‌వేర్‌లో ఉద్యోగాలు
- ఎంసీఏ, ఎంటెక్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు మెండు
- కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.సహదేవయ్య






**జేఎన్టీయూకే, జూలై 6:** పోస్టుగ్రాడ్యుయేషన్ కంప్యూటర్ కోర్సులైన ఎంసీఏ(మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్), ఎంటెక్(మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ)లను పూర్తిచేసిన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని జేఎన్టీయూకేలోని యూసీఈకే సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె.సహదేవయ్య తెలిపారు. ఈ కోర్సులకు సంబంధించిన వివరాలను ఆయన మాటల్లో తెలుసుకుందాం..

## ● ఎంసీఏ కోర్సుకు 30 సీట్లు

ఎంసీఏ కోర్సుకు 30 సీట్లు ఉంటాయి. వాటిని ఐసెట్ ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కన్వీనర్ కోటాలో భర్తీచేస్తారు. ఐసెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఇంటర్‌లో గణితం కాంబినేషన్‌తో పాసై ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు అర్హులు. సీట్లను ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు.

● జేఎన్టీయూకే పరిధిలోని 8 జిల్లాల్లోగల 48 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఎంసీఏ కోర్సులో మూడు వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## ● ఇంజనీరింగ్ పాసైతేనే అర్హులు

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో యూసీఈకేలోని ఎంఎస్ఐటీలో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకునేందుకు ఏదైనా ఇంజనీరింగ్ డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులన్నారు.

## ● ఎంటెక్‌లో మూడు స్పెషలైజేషన్స్

1.ఎంటెక్ సీఎస్ఈ
2.ఎంటెక్ ఐటీ
3.ఎంటెక్ సైబర్ సెక్యూరిటీ

ఈ కోర్సుల్లో ఒక్కోదానిలో 25 సీట్లుంటాయి. వాటిలో 18 సీట్లను గేట్, ఏపీపీజీఈసెట్ ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కన్వీనర్ కోటాలోను, మిగిలిన ఏడు సీట్లను స్పాన్సర్డ్ విధానంలోను భర్తీచేస్తారు.




TATA
CONSULTANCY SERVICES

## ● సాఫ్ట్‌వేర్ రంగంలో అవకాశాలు

ఎంసీఏ, ఎంటెక్, ఎంఎస్ఐటీ పూర్తిచేసిన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ కంపెనీలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, యాక్సెంచర్, మ్యాచ్‌వర్క్స్, విప్రో, ఎఫ్‌టీడీ, సయంట్, యునైటెడ్ ఆన్‌లైన్, నల్ సాఫ్ట్ కంపెనీల్లో ఉద్యోగాలు ఎక్కువగా లభిస్తాయి.



## ● వీటిపై పట్టు అవసరం

ఎంసీఏ, ఎంటెక్ కంప్యూటర్ విభాగ విద్యార్థులు సబ్జెక్టుతోపాటూ డేటా ఎనలిటిక్స్, మెషీన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీపై పట్టు సాధించాలి.







జేఎన్టీయూకేలో కొనసాగుతున్న

# సీఎన్‌సీ, రోబోటిక్స్‌పై శిక్షణ

**జేఎన్టీయూకే, జూలై 6:** కాకినాడ జేఎన్టీయూలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎన్‌సీ, రోబోటిక్స్‌పై శిక్షణ కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగినట్లు సమన్వయకర్త డాక్టర్ లింగరాజు తెలిపారు. పరిశ్రమల్లో రోబోటిక్స్ తయారీకి సంబంధించిన శిక్షణను విద్యార్థులకు తెలియజేసి అవి ఎలా ఉపయోగపడతాయో అధ్యాపకులు అవగాహన కల్పించారని ఆయన చెప్పారు. శనివారం శిక్షణ కార్యక్రమం ముగింపోత్సవం జరుగుతుందని డాక్టర్ లింగరాజు తెలిపారు.



రోబోటిక్స్‌పై అవగాహన కల్పిస్తున్న అధ్యాపకుడు



జేఎన్టీయూకే, యూసీఈకేల్లో..

# కోర్సులివే

**జేఎన్టీయూకే:** కాకినాడ జేఎన్టీయూకు 8 జిల్లాల్లో అనుబంధంగా 259 కళాశాలలుండగా వాటిలో 221 ఇంజనీరింగ్ కళాశాలలు, 34 ఫార్మసీ కళాశాలలు, 4 ఆర్కిటెక్చ ర్ కళాశాలలున్నాయి. 17 ఇంజనీరింగ్ విభాగాల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు, 65 విభాగాల్లో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు 8 విభాగాల్లో ఎంఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు నిర్వహిస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ(ఎస్‌పీహెచ్), స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ(ఎస్ఎఫ్‌టీ), ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్స్ రీసర్చ్(హెచ్ఎస్ఆర్) వంటి కొన్నివిభాగాల ద్వారా జేఎన్టీయూకేలో పలు కోర్సులను నిర్వహిస్తున్నారు.

## ● యూసీఈకేలో అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులు

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యూసీఈకే) కళాశాలలో బీటెక్‌లో సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, పెట్రోకెమికల్ ఇంజనీరింగ్, పెట్రోలియం ఇంజనీరింగ్ ఐఐఎండీపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

## ● పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు

ఎంటెక్‌లో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, జియో టెక్నికల్ ఇంజనీరింగ్, మెషీన్ డిజైన్, క్యాడ్, క్యామ్ పవర్‌సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ పవర్‌సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, ఇనుస్ట్రుమెంటేషన్ కంట్రోల్ సిస్టమ్స్, కంప్యూటర్స్ కమ్యూనికేషన్స్, కంప్యూటర్‌సైన్స్ ఇంజనీరింగ్, ఐటీ, ఎంఎస్ఐటీ, ఎంసీఏ కోర్సులను నిర్వహిస్తున్నారు.

